# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## **ప్రాంతీయ వార్తలు**

**తేది : 27-07-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **అంతరిక్షయానం పూర్తి చేసుకున్న శుభాంశుకు దేశ వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్ కీ బాత్‌లో పేర్కొన్నారు.**
2. **దేశంలో ఈ ఏడాది నిర్వహించిన స్వచ్ఛ సర్వేలో 4 వేల 500 కంటే ఎక్కువ నగరాలు పాల్గొన్నాయని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తెలిపారు.**
3. **వస్త్ర రంగం దేశానికి శక్తిగా మారుతోందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వెల్లడించారు.**
4. **సింగపూర్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ రోజు భారత్ హై కమిషనర్ డాక్టర్ శిల్పక్ అంబులేతో సమావేశమయ్యారు.**
5. **వసతి గృహాల్లో మౌలిక వసతుల మెరుగుదలకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి చెప్పారు.**

==========================

అంతరిక్షయానం పూర్తి చేసుకుని శుభాంశు క్షేమంగా భూమి మీదికి రాగానే దేశ వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తం చేశారని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. ఆకాశవాణి ద్వారా ప్రసారమైన మన్ కీ బాత్.. మనసులోని మాట కార్యక్రమం 124వ సంచికలో తన మనసులోని భావాలను ఈ రోజు ప్రజలతో పంచుకున్నారు. 2023 ఆగస్ట్ లో చంద్రయాన్ 3 విజయవంతం అయిన అనంతరం విజ్ఞానం పట్ల, అంతరిక్షం పట్ల పిల్లల మనసుల్లో కొత్త జిజ్ఞాస పుట్టిందని తెలిపారు. దేశంలో స్పేస్ స్టార్ట్ అప్స్ వేగంగా పెరుగుతున్నాయన్నారు. ఐదేళ్ళ క్రితం యాభై కన్నా తక్కువ స్టార్టప్స్ ఉండేవని, ప్రస్తుతం రెండు వందల కంటే ఎక్కువ ఉన్నాయని తెలిపారు. ఆగస్టు 23వ తేదీన జాతీయ అంతరిక్ష దినోత్సవం జరుపుకుంటున్నామని ప్రధానమంత్రి పేర్కొంటూ..

..వాయిస్.. 33 సెకన్లు

-------------------------

దేశంలో ఈ ఏడాది 4 వేల 500 కంటే ఎక్కువ నగరాలు స్వచ్ఛ సర్వేలో పాల్గొన్నాయని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తెలిపారు. మన్ కీ బాత్.. మనసులోని మాట కార్యక్రమం 124వ సంచికలో వ్యర్థాల నిర్వహణపై ప్రసంగిస్తూ.. పరిశుభ్రత కోసం వ్యర్థాల నిర్వహణలో పట్టణాల్లో అనేక పద్ధతులను వినియోగిస్తున్నారని తెలిపారు. నీటి నిర్వహణలో విజయవాడ, కరాడ్ లో కొత్త పద్ధతులు రూపొందించారని ఆయన తెలిపారు. అహ్మదాబాద్‌లో

రివర్ ఫ్రంట్ పై పరిశుభ్రత అందరి దృష్టినీ ఆకర్షించిందని పేర్కొంటూ..

..వాయిస్.. 33 సెకన్లు

-----------------------------

దేశం అభివృద్ధిలో ముందడుగు వేస్తూంటే, వస్త్ర రంగం దేశానికి శక్తిగా మారుతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. మన్ కీ బాత్.. మనసులోని మాట కార్యక్రమం 124వ సంచికలో జాతీయ చేనేత దినోత్సవంపై ప్రసంగిస్తూ.. గత దశాబ్ద కాలంగా ఆగస్టు 7వ తేదీన “జాతీయ చేనేత దినోత్సవం” జరుపుకుంటున్నట్లు చెప్పారు. దీంతో ఈ రంగానికి చెందిన లక్షల మంది విజయ గాథలను లిఖించారని తెలిపారు. ఇప్పుడు వీరంతా ప్రతి నెలా వేల రూపాయిలు సంపాదిస్తున్నారని తెలిపారు. వీరు కేవలం వస్త్రాలను మాత్రమే నేయడం లేదు, గుర్తింపుని సృష్టించుకుంటున్నారని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

-----------------------------

వచ్చే నెలలో ముంబైలో ఆస్ట్రో ఫిజిక్స్ ఒలింపియాడ్ పోటీలు జరగనున్నాయని ప్రధాన మంత్రి తెలిపారు. ఈరోజు మన్ కీ బాత్.. మనసులోని మాట కార్యక్రమం 124వ సంచికలో ‘ఒలింపియాడ్’పై ప్రసంగిస్తూ.. ఈ పోటీలకు 60కి పైగా దేశాల నుంచి విద్యార్థులు, శాస్త్రవేత్తలు పాల్గొంటున్నారని తెలిపారు. ఇప్పటివరకు జరిగిన పోటీలకంటే ఇది పెద్ద ఒలింపియాడ్ అని పేర్కొన్నారు. ఇప్పుడు దేశం ఒలింపిక్స్, ఒలింపియాడ్ రెండింటి కోసం సంసిద్ధంగా ఉందన్నారు. దేశానికి చెందిన దేవేశ్ పంకజ్, సందీప్ కుచీ, బేబదత్త ప్రియదర్శి, ఉజ్వల్ కేసరీ అనే నలుగురి విద్యార్థులు అంతర్జాతీయ కెమిస్ట్రీ ఒలంపియాడ్ పతకాన్ని సాధించారని తెలిపారు. గణిత ప్రపంచంలో కూడా భారతదేశం తన సత్తాను మరింత బలంగా చాటుకుంటుందని పేర్కొంటూ..

..వాయిస్.. 38 సెకన్లు

-----------------------------

సింగపూర్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈరోజు తొలుత భారత్ హై కమిషనర్ డాక్టర్ శిల్పక్ అంబులేతో సమావేశమయ్యారు. భారత్‌లో ప్రత్యేకించి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సింగపూర్ సంస్థలు ఆసక్తిగా ఉన్నాయని హై కమిషనర్ ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ఆరోగ్యం, గ్రీన్ హైడ్రోజన్, ఏవియేషన్, సెమి కండక్టర్స్, పోర్టులు, పారిశ్రామిక రంగాల్లో సింగపూర్ అనుసరిస్తున్న విధానాలను వివరించారు. వివిధ రంగాల్లో సింగపూర్ లో భారతీయుల కార్యకలపాలను తెలియజేశారు. భారత్‌తో సింగపూర్ మంచి సంబంధాలను కలిగి ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ.. ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త పాలసీల వల్ల పెట్టుబడులకు గల అవకాశాలను వివరించారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులు రాష్ట్రంలో ఇప్పటికే చేపట్టినట్లు చెప్పారు.

-----------------------------

వసతి గృహాల్లో మౌలిక వసతుల మెరుగుదలకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి చెప్పారు. ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాతో కలిసి నిన్న రాత్రి మార్కాపురం అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలోని డార్మెటరీ రూములు, టాయిలెట్లు, వంటగదిని వారు తనిఖీ చేశారు. భోజనం నాణ్యతను పరిశీలించారు. అనంతరం బాలికలతో ప్రత్యేకంగా మంత్రి మాట్లాడుతూ..

..వాయిస్.. 20 సెకన్లు

----------------------------

తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ కుటుంబ సమేతంగా ఈరోజు దర్శించుకున్నారు. ఆలయం వద్ద టిటిడి ఛైర్మన్ బి.ఆర్.నాయుడు గవర్నర్ దంపతులకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం టిటిడి వేద పండితులు గవర్నర్ దంపతులను ఆశీర్వదించగా శ్రీవారి తీర్థప్రసాదాలు, డైరీలను టిటిడి ఛైర్మన్ బి.ఆర్.నాయుడు గవర్నర్‌కు అందజేశారు.

----------------------------

అడివిపల్లి రిజర్వాయర్ నింపడంతో భవిష్యత్ లో తిరుపతికి తాగునీరందిస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. అదేవిధంగా తిరుపతికి వచ్చే భక్తులకు తాగునీటి కొరత లేకుండా చేస్తామన్నారు. తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని మంత్రి ఈరోజు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. అమరావతి, పోలవరం ప్రాజెక్ట్‌లు త్వరిత గతిన పూర్తి అవ్వాలని స్వామి వారిని కోరుకున్నట్లు చెప్పారు.

----------------------------

ఆంధ్రప్రదేశ్, యానాం దిగువ ట్రోపో ఆవరణలో నైరుతి, పశ్చిమ దిశగా గాలులు వీస్తున్నాయని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారి ఎల్. నారాయణ తెలియజేస్తూ...

వాయిస్..16 సెకన్లు

======================